


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 19 జూన్ 2025

పేజీలు 8


యోగాతో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక

# ఆరోగ్యం సిద్ధిస్తుంది

- జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోవచ్చు..
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





అవగాహన కల్పిస్తూ మాట్లాడుతున్న నంద్యాల కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం అహోబిలం పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన 2025 యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్‌లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలు ఆచరించి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. మన దేశంలో పుట్టిన యోగాను175 దేశాల్లో అవలంబిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు మరింత ప్రాచుర్యం వచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజుల పాటు యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహలు, అహోబిలంలలో నిర్వహించడం జరిగిందన్నారు.


మిగతా 2లో


- మంత్రి ఫరూక్ అత్యంత సన్నిహితులే "టార్గెట్"
- సోషల్ మీడియా ఫార్మెట్‌లో విష ప్రచారం
- సత్యాలు..అసత్యాలు కలగలిపి
- తెర వెనుక సూత్రధారులు..పాత్రధారులు ఎవరూ..!



## నంద్యాల "టీడీపీ లో"

# కోవర్టు ఆపరేషన్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీలో కోవర్డు ఆపరేషన్ జరుగుతుందా! మంత్రి ఫరూక్‌కు అత్యంత సన్నిహితులను టార్గెట్ చేస్తున్నారా! కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణ కనిపిస్తుంటే నంద్యాల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం శ్ర మించిన వారిని లక్ష్యంగా చేసుకొని దుష్ప్రచారానికి తెగబడుతున్నారు. నంద్యాల టిడిపిలో అంతర్గ అంశాలను వేదికగా చేసుకొని సత్యాలను..అసత్యాలను కలగలిపి విష ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాను వేదిక చేసుకొని గత తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించిన వారిని అప్రతిష్టపాలు చేసే కుట్రకు కోణం స్పష్టంగా కనబడుతోంది. గడిచిన ఏడాదిగా నంద్యాల నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీని సోషల్ మీడియా వేదిక పై విష ప్రచారాన్ని చిమ్ముతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చీమ చిటిక్కుమన్నా సోషల్ మీడియా లో బయట ప్రపంచానికి తెలిసిపోతోంది. ప్రధానంగా మంత్రికి అతి దగ్గర మెదులుతున్న వారే అసత్యప్రచారాలకు లక్ష్యంగా మారారు. నంద్యాల తెలుగు దేశం పార్టీని బలహీన పరిచే కుట్ర జరుగుతోందా అన్న అనుమానాలు లేకపోలేదు. సోషల్ మీడియాకు ఉప్పు అందిస్తున్న



మంత్రి ఎన్ఎండీ ఫరూక్

సూత్రదారులు..పాత్రదారులు ఎవరూ అన్నదానిపై ఆ పార్టీలో సుదీర్ఘ చర్చ జరుగుతోన్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.


మిగతా 2లో


# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

- రూ.35 లక్షలు విలువ చేసే 30 బైకులు స్వాధీనం
- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కర్నూలు, ఎమ్మిగనూరు, గోనెగండ్ల ప్రాంతాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడిన కురువ వెంకటేష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ. 35విలువ చేసే 30బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కురువ వెంకటేష్‌మద్యంకు అలవాటై


మిగతా 2లో




వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

లబ్ధిదారులకు రాయితీ పై

# వ్యవసాయ యంత్రాల పంపిణీ

- చిన్న,సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల రాయితీ విడుదల
- నంద్యాల కలెక్టర్ రాజకుమారి గణియా



చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ. 1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. బుదవారం కలెక్టరేట్‌లోని వీజీఆర్ఎస్ హాల్‌లో వ్యవసాయ యాంత్రీకరణ సబ్ – మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మేకనైజేషన్ పథకం కింద వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, సహాయ వ్యవసాయాధికారులు, మండల


మిగతా 2లో



సూపర్ సిక్స్ పథకాలతో

# రాష్ట్రంలో ప్రజలందరూ హర్షం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్‌లో కీలక పథకమైన తల్లికి వందనం అమలుతో మాజీ సీఎం జగన్, వైసీపీ నేతల నోర్లు మూసుకొని పోయాయాని, సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో ప్రజలందరూ హ్యాపీగా ఉన్నారంటూ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తో కలిసి ఎమ్మెల్యే బీవీ విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా సీఎం చంద్రబాబు,


మిగతా 2లో


- కూటమి ప్రభుత్వం 67లక్షల బిడ్డలకు నగదు జమ
- కూటమి ప్రభుత్వంపై వైసిపి దుష్ప్రచారం
- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

# నంద్యాల "టిడిపిలో" కోవర్టు ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి)

సార్వత్రిక ఎన్నికల్లో శిల్పా కంచుకోట నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని అందుకుంది. తె లుగుదేశం పార్టీలో ఆజాతశత్రువుగా ముద్రపడిన టి డిపి సీనియర్ నేత ఎన్ఎండి ఫరూక్ గెలుపొంది న్యాయ మరియు మైనార్టీ శాఖ మంత్రిగా ఉన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న క్రమంలో గడిచిన ఆరు నెలలుగా నంద్యాల తెలుగుదేశం పార్టీలో కోవర్టు ఆపరేషన్‌కు బీజం పడింది. మంత్రి ఫరూక్‌తో అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న గుర్తించి వారినే విష ప్రచారానికి నడుముబిగించారు. ఇందుకోసం సూత్రదారులు... పాత్రదారులకు సోషల్ మీడియా ఒక వేదిక మారింది. ప్రస్తుతం సోషల్ మీడియా వివిధ ఫార్మేట్‌లలో ప్రజలు వినియోగిస్తున్నారు. అందులో పాతది అయిన మెయిల్‌తో మొదలుపెట్టి వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్ తదితర వాటిల్లో అసత్య ప్రచారాలకు బీజం పడింది. కొన్ని సత్యాలను తమకు అనుకూలంగా మార్చుకొని బాహ్య ప్రపంచానికి తెలియజేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అసత్య ప్రచారానికి చివరికి ప్రభుత్వ ఉద్యోగులను వదలడం లేదు. మంత్రి ఫరూక్‌కు సన్నిహితులైన విద్యాశాఖ అధికారి ఒకరితో పాటు, పిఎను టార్గెట్ చేస్తూ మెయిల్‌లో నంద్యాల వాయిస్ పేరుతో కూటమి ప్రభుత్వంలోని రాష్ట్రస్థాయి ముఖ్యులతోపాటు, రాష్ట్ర స్థాయిలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలకు సమాచారాన్ని అందిస్తున్నారు. ఒక సమయంలో మంత్రి ఫరూక్‌పై తీవ్ర ఆరోపణలను గుప్పించారు. మంత్రి తనయులను వదల్లేదు. నంద్యాల నియోజకవర్గంలో జరిగిన ప్రతి వివాదాస్పద ఘటనలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. మంత్రి సోదరుడిని టార్గెట్ చేశారు. ప్రముఖ న్యాయవాదిని ఎన్నికల్లో ఉపయోగించుకొని ప్రస్తుతం పక్కన పెట్టినట్లుగా ప్రచారం చేశారు. నంద్యాల నియోజకవర్గంలో మద్యం, ఇసుక, జూదం, రియల్ ఎస్టేట్, ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ప్రచారానికి తెరలేపారు. సూత్రదారులు చివరికి చికెన్ వేస్టేజి అంశాన్ని వదల్లేదు. నామినేటెడ్ పదవుల భర్తీకి కూటమి ప్రభుత్వం నడుం బిగించడంతో మార్కెట్ యార్డు చైర్మన్‌ను ఆశించిన టీడీపీ నాయకుడిపై తీవ్ర ఆరోపణలను చేశారు. అక్రమ సంపాదనకు కాదేది అనర్హం అన్న శీర్షికన ఒక ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌ను బెదిరించారంటూ వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఒక ప్రైవేటు సైన్యం నంద్యాలలో భయభ్రాంతులకు గురి చేస్తుందంటూ ప్రచారం మొదలు పెట్టారు. చివరికి గత ఎన్నికల్లో అండగా నిలిచిన కొందరు ఆర్యవైశ్యులను లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలను వడ్డివారిస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాలో కీలకమైన వాట్సప్‌లో కొందరి వ్యక్తిగత అంశాలను ప్రస్తావిస్తూ విషాన్ని చిమ్మారు. అదే టీడీపీ కార్యాలయం వేదికగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ప్రముఖులపై సత్యాలు బయటికి రాకపోవడంపై తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చ జరుగుతోంది. తెలుగుదేశం కార్యాలయంలో అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వారే కుట్రకు తెగబడుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)



బైక్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ, డిఎస్పీ

కులీ పనుల ఆదాయం సరిపోక బైక్ దొంగతనాలకు పాల్పడుతుండేవాడని తెలిపారు. గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామానికి చెందిన కురువ వెంకటేష్ ఎమ్మిగనూరు, కర్నూలు, ఆదోని, దేవనకొండ, కోడుమూరు, ఓర్వకల్లు తదితర ప్రాంతాల్లో 30ద్విచక్ర వాహనాలను దొంగలించి జొన్నగిరి ప్రాంతంలో పొలాల్లో పని చేసుకునే రైతులకు రూ. 3వేలు, రూ. 4వేలకు బైక్‌లు అమ్మి జల్సాలు చేసుకునేవాడన్నారు. బైక్ దొంగతనం జరిగిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా కురువ వెంకటేష్ బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ కావడంతో బుధవారం గోనెగండ్ల గ్రామ శివారులోని పెద్ద మర్రివీడు రోడ్డులో ముద్దాయిని అరెస్టు చేసి విచారించగా 30బైక్‌లను తన స్వగ్రామంలో ఉన్న ఓ ఇంట్లో దాచి పెట్టగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బైక్ దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గోనెగండ్ల సిఐ విజయభాస్కర్, హెడ్ కానిస్టేబుల్ తేజేశ్వర్ కుమార్, దేవరాజు, రాజు, లక్ష్మీకాంత్, వీరేష్ గౌడ్, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, రమేష్‌లకు జిల్లా ఎస్పీ నగదు రివార్డును అందచేసి వారిని అభినందించారు.

# యోగాతో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)





గురువారం రోజు పచ్చర్ల జంగిల్ క్యాంప్‌లో కూడా యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో 7.60 లక్షల మంది యోగా దినోత్సవంలో పాల్గొనడానికి యోగాంధ్ర యాప్‌లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. యోగాంధ్ర యాప్‌లో నమోదైన వ్యక్తులు గ్రామ, వార్డు సచివాలయ, మండల, జిల్లా స్థాయిల్లో గుర్తించిన 5 వేల ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 5 వేల మంది యోగ శిక్షకులను తయారుచేసి వారి ద్వారా యోగాసనాలు నేర్పించడం జరుగుతోందన్నారు. మానవ దైనందిన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాటిని పూర్తి స్థాయిలో అధిగమించేందుకు యోగ ద్వారానే సాధ్యమై మాసనిక ధైర్యం సమకూరే అవకాశం ఉంటుందన్నారు. యోగా పోటీలకు సంబంధించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పూర్తి చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. అహోబిలంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థాన సిబ్బందికి, అధికారులకు జెసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు యోగా చైతన్యమండలి గురువు దామోదర్ కుమార్ రెడ్డి, వారి బృంద సభ్యులు ఆసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం సీఈఓ సౌందర్య రాజన్, ఆలయ ప్రధాన పూజారి రమేష్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, కమిషనర్ కిషోర్ , తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, ఎంఈఓ శోభా వివేకావతి, సేతురామన్ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ యంత్రాలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)


వ్యవసాయ పని ముట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు నీటి లభ్యత, నల్లరేగడి భూములు జిల్లాలో అధికంగా ఉన్నాయని, రైతులు అవసరం మేరకే నీటిని వినియోగించుకోవాలని అన్నారు. అధికంగా నీటి వాడకం, మోతాదును మించి పురుగుల మందుల వాడకంతో భూమిలో ఉన్న పోషకాలు నశించి నిస్సారవంతమై దిగుబడి తగ్గే అవకాశం ఉందని అన్నారు. రైతులు సేంద్రీయ పద్ధతులు, పంటమార్పిడి, మిశ్రమ పంటలను వేసుకోవాలని సూచించారు. తద్వారా భూమిలో సూక్ష్మ పోషకాలు పెరిగి సమకూరి పంట దిగుబడి పెరిగే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయానికి సాంకేతికతను జోడించి డ్రోన్స్ వినియోగంచే సమయాన్ని ఆదా చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో బీపీటీ, నంద్యాల సన్న వరి రకం పండిస్తున్న రైతులు తొందరపడి విక్రయించకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర వచ్చేంత వరకు నిల్వ ఉంచుకునేలా చూడాలని అన్నారు. ఇందుకోసం మార్కెటింగ్ శాఖ 145 గోడౌన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేసుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో నంద్యాల రకం ఆపిల్ పండు కూడా మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో లక్ష మంది కౌలు రైతులు ఉన్నారని, ఏడాది 30 వేల మందికి సీసీ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చే సీసీ ఆర్‌సీ కార్డులు 11 నెలలు చెల్లుబాటులో ఉంటుందని అన్నారు. పంట ఆధారంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 964 మంది చిన్న, సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాల రాయితీ రూ. 1.99కోట్ల విడుదలకు సంబంధించి చెక్కులను విడుదల చేశారు. అదే విధంగా వ్యవసాయ యంత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వ్యవసాయానికి అవసరమైన పని ముట్లు, సాంకేతిక పరంగా అవసరమైన సహాయ, సహకారాల గురించి రైతులకు వ్యవసాయ అధికారులు వివరించారు.

# సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో ప్రజలందరూ హర్షం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలభిషకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోహ పట్టించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఉనికి కోసం ప్రజలకు మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తున్న జగన్‌కు 2029 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదన్నారు. జగన్ అమ్మ ఒడి కేవలం ఒక బిడ్డకు ఇస్తే, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్న అంతమంది బిడ్డలకు రాష్ట్రంలో దాదాపు 67 లక్షల తల్లుల ఖాతాలో రూ 13 వేల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైసీపీ నేతులకు నిద్ర పట్టడం లేదన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో ముందుకు పోతుంటే, వైసిపి కేవలం తప్పుడు ప్రచారం చేసుకుని ఉనికి కాపాడుకుంటుందన్నారు. గతంలో వైసిపి అమ్మ ఒడి రూ. 13 వేలు వేసిన సమయంలో 2 వేలు ఎవరి జేబులో పోయాయని ప్రశ్నించారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 15వేల లో 2 వేల రూపాయలు కేటాయిస్తే దాన్ని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. చెడు ప్రచారం చేస్తున్న దాన్ని టిడిపి నాయకులు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్‌లకు
# మెటీరియల్ పంపిణీ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని చాగలమర్రి చింతలచెరువు పెద్ద బోధనం స్కూల్ కాంప్లెక్స్‌లకు మెటీరియల్ ను ఎంఈఓ అనురాధ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాల సమయంలో అవసరమైన బుక్స్ పేపర్స్ తదితర వస్తువులను అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిధులు విడుదల అవుతున్నాయి.. గృహానిర్మాణాలు పూర్తి చేయండి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో నిధులు అందక నిలిచిపోయిన గృహాలకు ఈ ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది కావున త్వరగా పెండింగ్లో ఉన్న గృహాలను పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ రాజేశ్వరి, హౌసింగ్ డీఈ ప్రసాద్, హౌసింగ్ ఏఈ షేక్షావలి కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాల ఆవరణంలో నిలిచిపోయిన గృహాలను విద్యుత్లన్లు, రోడ్లను వారు పరిశీలించారు. గృహానిర్మాణాలను మధ్యలోనే నిలిపివేసిన లబ్దిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం గతంలో హౌసింగ్ స్కీం కింద మంజూరై సగంలో నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణం కోసం అదనపు నిధులను విడుదల చేస్తుంది. ఇండ్ల నిర్మాణపనులకు వెంటనే పూర్తిచేసుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వ గృహాలు మంజూరు అయ్యాయి. అందులో ఎన్ని నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయని హౌసింగ్ అధికారులను తహసీల్దార్ రాజేశ్వరి అడిగా రు. గతంలో గోనెగండ్ల మండలంకు 1176 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 443 గృహనిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. మిగతావి పలు రకాల స్టేజిల దగ్గర నిలిచిపోయాయని తెలి పారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారునికి ప్రభుత్వ నిర్మాణం కోసం రూ. 1.80 లక్షలు మంజూరు అయ్యేవని అయితే ఆ పాత బిల్లుతో పాటు ఆదనంగా బీసీ, ఎస్సీ లకు మరోరూ. 50వేలు, ఎస్టీలకు రూ. 75వేలు విడుదల చేస్తున్నట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. ఇప్పటికే మండలంలో 139 మంది లబ్ధిదారులకు అదనపు బిల్లు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నార సి. కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యా, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిచ్చిన వెంకటసుబ్బయ్య



పుస్తకావిష్కరణలో పాల్గొన్న పెండేకంటి బాలాజీ తదితరులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, మాజీ గవర్నర్ పెండేకంటి వెంకటసుబ్బయ్య పేదలు విద్య, వ్యవసాయ రంగాలలో రాణించేందుకు విశేష కృషి చేశారని వాసవి విద్యాసంస్థల సిఈఓ పెండేకంటి బాలాజీ అన్నారు. పెండేకంటి వెంకట సుబ్బయ్య 104వ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ పాణ్యం వసుంధర రచించిన 'రాజనీతి ఘనపాటి పెండేకంటి' పేరుతో ఆయన జీవిత చరిత్ర విశేషాల పుస్తకావిష్కరణ కార్యక్రమం బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేటలో ఉన్న పెండేకంటి పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాలాజీ మాట్లాడుతూ సామాన్యులకు విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు వాసవి విద్యాసంస్థల ఆద్వర్యంలో ఈ ప్రాంతంలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఆయన ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కుటుంబంలో ఒక వ్యక్తి చదువుకుంటే మొత్తం ఒక జనరేషన్ అంతా అభివృద్ధి చెందుతుందన్న పెండేకంటి వెంకటసుబ్బయ్య విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. పెండేకంటి పబ్లిక్ స్కూల్ నందు ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత వసతితో విద్యను అందించేందుకు ఆయన ఎంతగానో శ్రమించారన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల వల్ల ఈ ప్రాంత రైతులు వెనుకబడి పోకూడదనే సదుద్దేశ్యంతో రైతులకు లబ్ది చేకూర్చే విధంగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. బనగానపల్లె పట్టణ సమీపంలో ఉన్న 75ఎకరాల సొంత పొలాన్ని ఈ సంస్థకు కేటాయించి వ్యవసాయ రంగ పరిశోధనలకు కృషి చేసే విధంగా తీర్చిదిద్దారన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ఏర్పాటు చేసిన విద్యా సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రం సేవలు కొనసాగిస్తామని పెండేకంటి బాలాజీ తెలిపారు. పెండేకంటి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ రేడియో వ్యాఖ్యాత డాక్టర్ జాగర్లమూడి శ్యామసుందర్ శాస్త్రి, హనుమంతరావు, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు పార్థసారథి, డాక్టర్ శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు నాగరాజు, పెండేకంటి రమన్ కుమార్, సిహెచ్ రాఘవేంద్ర, ఎన్నారై శ్రీధర్, బుడ్డా శ్రీకాంత్‌రెడ్డి, భూమా జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తు ఆపద సమయంలో అందించే మెడికల్ రీయబర్స్‌మెంట్ సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం( రాజ్ టాకీస్)లో 20 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా మూడు రోజుల పాటు దాదాపు రూ.37.50లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు నంద్యాలటౌన్, నంద్యాల మండలం, గోస్పాడు మండల ప్రజలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్‌బాబు, ఎన్ఎండీ ఫరూక్, ఫిరోజ్, ఫయాజ్‌లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసీశ్వరరెడ్డి, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ మునగాల విశ్వనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి వ్యక్తి మృతి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రైలు కింద పడి గుర్తుతెలియిన వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు కర్నూలు–దూపాడు స్టేషన్‌ల మధ్య కి.మీ 245/13-14ఎలక్ట్రికల్ పోల్‌ల మధ్య, కోట్ల రైల్వే స్టేషన్‌కు దక్షిణం వైపున ఉన్న బోర్డుకు 25మీటర్ల దూరంలో గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడు. స్టేషన్ సూపరింటెండెంట్ కె నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ టిసి మాధవ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు లైట్ పింక్ కలర్‌ఫుల్ హ్యాండ్ రెడీమెడ్ షర్ట్ (దాని కాలర్‌పైన మేజిస్టిక్ అను అక్షరాలు కలవు), తెల్లని ఫుల్ బనియన్, నలుపు రంగు షర్ట్, బ్లూ, ఆకుపచ్చ, తెలుపు రంగులు గల చిన్న గళ్ల అడ్డపంచ, రెండు పొరల ఎర్రటి మొలత్రాడు గలదు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు కర్నూలు రైల్వే సిఐ శ్రీనాథ్ రెడ్డి 9908889696, రైల్వే డబ్ల్యుస్ఐ కుమారి 8367037525, ఆర్‌పిహెచ్‌సి టిసి మాధవస్వామి 9441802327లకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



బదిలీపై వెళ్తున్న మురళీమోహన్‌ను సన్మానిస్తున్న ఎంపిడిఓ, సిబ్బంది

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని కాల్వ గ్రామంలో గ్రేడ్3 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి గ్రేడ్2 ఉద్యోగిగా పదోన్నతిపై కడప జిల్లా మైదుకూరు మండలానికి బదిలీ అయిన ఎం మురళీమోహన్‌కు వీడ్కోలు పలికి శాలువాలతో సన్మానించారు. అలాగే హుసేనాపురం గ్రామంలో గ్రేడ్3 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎల్ సురేష్ కుమార్ కాల్వ గ్రామానికి గ్రేడ్2 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో మంచి అంకితభావం, సమయస్ఫూర్తితో మంచి సేవలందించారని అభినందించారు. ఎక్కడ పని చేసిన అక్కడ అధికారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారధిగా పనిచేసి మంచి గుర్తింపు పొందాలన్నారు. వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు బుధవారం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా నరసరావుపేట టౌన్‌కు చెందిన షేక్ నాగూర్ బాష(35)అనే వ్యక్తి గత మూడు నెలల క్రితం నుండి మండల పరిధిలోని సోమయాజులపల్లె గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపంలో చిన్న గుడిసె వేసుకుని చిత్తు పేపర్లు, వాటర్ బాటిళ్లు, బీరు సీసాలు పోగు చేసుకుని జీవనం సాగిస్తున్నాడని, మద్యంకు బానిసై చిత్తు పేపర్లను అమ్మగా వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడని ఈ నెల 15వ తేదీన స్వగ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను డబ్బులు ఇవ్వమని అడుగగా వారు ఇవ్వనందుకు తిరిగి సోమయాజుల పల్లె గ్రామానికి చేరుకుని మనస్థాపానికి గురై ప్రెటోల్ బంకు సమీపంలోని చెట్టుకు మంగళవారం మధ్యాహ్నం 12.30గంటల సమయంలో ఉరి వేసుకుని మృతి చెందాడని మృతుని అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వార్డు సమస్యలపైనే ప్రత్యేక దృష్టి

◆ ధ్యానకేంద్రం దగ్గర శుభ్రత పనులు పరిశీలన : కౌన్సిలర్ దయాసాగర్



21 వార్డులో పనులు చేయిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పట్టణంలోని 21వ వార్డులో నెలకున్న సమస్యలపై దృష్టి సారించి శుభ్రత పనులకు నాంది పలకడం జరిగిందని వార్డు కౌన్సిలర్ దయాసాగర్ తెలిపారు. ద్యాన కేంద్రం దగ్గర మురుగుకుంట తోపాటు కంప చెట్లను తొలిగించడం జరిగిందన్నారు. ఈ నెల 21వ తేదిన యోగా దినోత్సవం ఉన్న సందర్భంగా ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో ఓ గంట పాటు ద్యానం, యోగాను అలవాటు చేసుకుంటే సంపైర్ణ ఆరోగ్య వంతులు అవుతారన్నారు. అక్కడ యోగా శిక్షణకు కూడా సహకారం అందించడం జరుగుతుందన్నారు.

# చేనేతసహకార సంఘంలో సభ్యులుగా చేరండి

◆ నేతన్నకు ఆహ్వానం పలికిన ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చేనేత పితామహుడు ప్రద్మశ్రీ మాచాని సోమప్ప నెలకొల్పిన ది ఎమ్మిగనూరు చే నేత సహకార సంఘం నందు సభ్యులుగా చేరేందుకు సొసైటి చేనేతలకు ఆహ్వానం పలికింది. బుదవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 30వ తేది వరకు మగ్గం నేస్తున్న చేనేతలు 100 రూపాయలు సభ్యత్వం చెల్లించి సంఘం అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్ర 5 గంటల వరకు సంఘం కార్యదర్శిని సంప్రదించి సభ్యులగా చేరాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలిచిన వారు కచ్చితంగా మగ్గం కలిగి ఉండాలి, మాస్టర్ వీవర్ అయ్యి ఉండకూడదు, నేత వృత్తి కలిగి ఉండాలి, 18 ఏళ్ల వయస్సు పై బడినవారు అర్హులు, సంఘం పరిధిలో ఎమ్మిగనూరు, గుడికల్లు, నందవరం, నాగలదిన్నె, గోనెగండ్ల, కోసిగి, గూడూరు ప్రాంతాలలో నివాసం ఉండవలెను అని తెలిపారు.

# త్వరలో 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్‌ల ఖాతాల్లో జమ : బిర్రు ప్రతాప్‌రెడ్డి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిర్రు ప్రతాప్‌రెడ్డి, మునిరెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయనున్నట్లు పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం తాడేపల్లిలోని పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజని కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డిలు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిర్రు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా గత ఐదు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా దాదాపు రూ.1100కోట్లు గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు పంపితే ఆ నిధులు నేటి వరకు సర్పంచ్‌ల ఖాతాల్లో జమ కాలేదని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇటీవల గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా రోడ్డు మరియు డ్రైయిన్లు వేసినటువంటి వాటికి బిల్లులు చెల్లించలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. అందుకు సమా ధానంగా కమీషనర్ స్పందిస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులు తప్పకుండ త్వరలో సర్పంచ్‌ల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం ద్వారా వేసిన రోడ్లు, డ్రైయిన్లకు రెండు,మూడు రోజుల్లో బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీల పురోగాభివృద్ధి కై పాటుపడదాం – డీపీవో లలితా బాయి



ఈవోఆర్డీలతో సమావేశం నిర్వహిస్తున్న డీపీవో లలితా బాయి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల పురోగాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి అన్నారు. బుధవారం ఆమె చాంబర్‌లో జిల్లాలోని ఈవోఆర్డీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను, నీటి పన్ను వసూళ్ళల్లో పురోగతి సాధించాలని అన్నారు. రాబోయే వర్షాకాలంలో పారిశుధ్య పనులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. తాను వారంలో మూడు రోజులు ఆయా గ్రామాల్లో తప్పని సరిగా పర్యటిస్తానని అన్నారు. ఆయా సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. తాగునీటి ట్యాం కుల శుభ్రత, ప్రజారోగ్య సంరక్షణ, ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జాగృతతో నడుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిది ద్దుదామని ఆమె పేర్కొన్నారు. ఈవోఆర్డీలకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యా ల డీఎల్‌పీవో రాంబాబు, జిల్లాలోని ఆయా మండలాల ఈవోఆర్డీలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో రైతు జీవితాలకు ముప్పు

- కౌలురైతులను పట్టించుకోని ప్రభుత్వం
- రైతుభరోసా కేంద్రాల తొలగింపుతోనే అన్నదాతకు అధోగతి
- నందవరం మండల నాయకులు మండిపాటు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న నందవరం వైకాపా నాయకులు

**నందవరం, మేజర్‌న్యూస్ :** ఏడాదిగా రాష్ట్రంలో కూటమి పాలనతో రైతాంగానికి పెను ముప్పు వాటిల్లిందని నందవరం వైకాపా నాయకులు కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, శివారెడ్డిగౌడు, విరుపాక్షిరెడ్డి, రామకోటిరెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేఖ విదానాలపై మండిపడ్డారు. బుధవారం నందవరం కేంద్రంగా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం హాయాంలో రైతులకు విత్తు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, సలహాలు, సూచనలు అందించి సహకారం అందించేందుకు గ్రామాల్లోనే ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసిన ఘనత కూటమి పాలకులది అన్నారు. అన్నదాతను అదోగతి పాలు పట్టిస్తూ మండల కేంద్రాలకు తిప్పేందుకు సన్నదం కావడం దారుణంగా ఉందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 2024 ఎన్నికల ముందు కూటమి పాలకులు రైతులకు అందించిన వాగ్దానాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేసే పాలన అందాలంటే రానున్న కాలంలో ఒక వైకాపాకు మాత్రమే సాధ్యం అన్నారు. జెడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, పేట శ్రీనివాసరెడ్డి, నరసరాజు, శంకర్‌రెడ్డి, కురువ సోమన్న, గాజుల సుదాకర్, జాన్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20 నుండి విజయీంద్రతీర్థుల ఆరాధాన మహోత్సవాలు



మంత్రాలయ పీఠాధిపతి సుబుదీంద్ర తీర్థలను ఆహ్వానిస్తున్న దృశం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఈ నెల 20 తేది నుండి 24వ తేది వరకు స్ధానిక కోటా వీధిలో ఉన్న కోటాంజనేయస్వామి దేవాలయంలో విజయీంద్ర తీర్థల ఆరాధాన మహోత్సావాలను నిర్వహిస్తున్నట్లు వేద బ్రహ్మణీయులు బుధవారం తెలిపారు. దేవాలయంలో ఉన్న స్వామి వారి మూల వీరాట్‌ను ప్రత్యేకంగా ఆలంకరించి ప్రతి ఏటా మాదిగా ఈ సారీ కూడా అత్యంత వైభవంగా జరపుతామన్నారు. 21 తేది శనివారం పూర్వా ఆరాదాన,23 వ తేది సోమవారం మధ్యారాధన, 24వ తేది మంగళవారం ఉత్తరాధన,స్వామి వారి రథోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరాధానోత్సవాలకు మంత్రాలయ పీఠాధిపతి సుబుదీంద్ర తీర్థలను ఆహ్వానించారు. కార్యక్రమంలో భాగంగా విశేషంగా పూజలతో పాటు భజనాలు, కోలాటాలు,సాంస్కృతిక కార్యక్రమాల ఆకట్టుకునేలా జరగుతాయి. ఐదు రోజుల పాటు అంగరంగా వైభవంగా జరిగే స్వామి వారి ఆరాధాన మహోత్సావాలకు మండలం నుండి కాకుండా కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో బ్రహ్మణీయ భక్తులు హాజరవుతారన్నారు. ఆరాధాన మహోత్సవానికి భక్తులు విరివిగా హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నారు.

# తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం విద్యార్థుల కోసం మంచి పుస్తకాలు, యూనిఫార్మ్, భోజనాన్ని, అన్ని వసతులు కల్పిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యా శాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఆర్‌ఎస్ గాజులపల్లె గ్రామంలోని ఎంపీయూపి పాఠశాలలో విద్యార్థులందరికీ జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో నోట్ బుక్స్, స్టేషనరీ ఉచితంగా అందజేశారు. అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మండల విద్యా శాఖ అధికారి రామసుబ్బయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుంచి ఎంపీయుపి స్కూల్‌లో 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలోనూ పుస్తకాలు, స్టేషనరీ అందించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ నరాల చంద్రమౌలీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యావంతులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తుచేశారు. జనసేన మండల అధ్యక్షులు రామయ్య మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను తిరిగి తెచ్చే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహాదానమని అన్నారు. ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు విజయ్, బాసం రాముడు గౌడు, ఉల్లి మధు, మిద్దె శివ, పాశం శ్రీనివాసులు, కిరణ్, కొండమామల చక్రపాణి, అశోక్ కుమార్, శ్రీరాములు, షాలు బాషా, మహేష్, ప్రసాద్, కళ్యాణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టేషనరీ, పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం



రక్తదానం చేస్తున్న దృశ్యం

# హాస్టళ్లు తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండలంలోని బిసి బాలుర వసతి గృహంతో పాటు, మోడల్ స్కూల్ హాస్టల్, కస్తూరిబా బాలికల పాఠశాలను బుధవారం మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్ పరిశీలించారు. ముందుగా స్థానిక బీసీ బాలుల హాస్పిటల్ తనిఖీ చేయగా విద్యార్థుల బాత్రూం వసతులు సరిగా లేవని, వంట రూమ్ లో పై పెచ్చులు ఊడిపోవడంతో హాస్టల్ వార్డెన్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో హాస్టల్ రూమ్ తోపాటు తరగతి గదులను పరిశీలించడం జరిగిందని తరగతి గదిలో ఫ్లోరింగ్ సక్రమంగా లేదని తెలిపారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాలను పరిశీలించి అక్కడ విద్యార్థులకు అందుతున్న వ్యక్తం చేశారు. హాస్టల్లో మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ కి నివేదికలు అందజేస్తామని వారు ఒక ప్రకటన తెలిపారు. వీరి పాటు ఎంఈఓ యశోద ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుర్ రాఫీ,వార్డెన్ గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఎల్‌సి కాలువ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** తుంగభద్ర దిగువ కాలువ పరధిలోని 68వ డిస్ట్రిబ్యూటరీ వద్ద జరగుతున్న సీసీ లైనింగ్ పనులను ఎండహళ్లి గ్రామ సర్పంచ్ జికే. సుధాకర్,సాగునీటి సంఘం నాయకులు,గ్రామ రైతులు బుధవారం పరిశీలించారు. 68వ డిస్ట్రిబ్యూటరీ వద్ద కాలువలో దిగడానికి ఎక్కడానికి గ్రామ రైతులకు,ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని అందరికి సౌకర్యార్ధకంగా 15 అడుగుల వెడల్పు మెట్లను నిర్మించాలని సంబంధిత ఎస్ఒను కోరగా స్పందించిన ఎస్ఒ దేవేంద్రప్ప మాట్లాడుతు పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కురువ నాగరాజు,నీటి సంఘం సభ్యులు చంద్రన్న,శరణప్ప,గొల్ల ఆంజనేయులు,వడ్డే లక్ష్మణస్వామి,గోవిందరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజు బోర్డును ఏర్పాటు చేయాలని వినతి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** మండలంలోని నిర్వహణం అవుతున్న ప్రవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా పీజు బోర్డును ఏర్పాటు చేయాలని ఎంఈఒ 2 జగన్నాథంకు బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున,సతీశ్ వినతి పత్రం ఇచ్చారు. విద్యార్థులకు పిట్ నెస్ బస్సులను నడపాలని,విద్యార్థులు ఇబ్బంది పడేవిధంగా వాహనాలను నడపరాదని,పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలను కల్పించాలని,ప్రతి ఒక విద్యార్థులకు తల్లికి వందనం అందించాలని వారు కోరారు.



ఎంఈఒ 2 జగన్నాథంకు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# బదిలీపై వెళ్ళిన పశువైద్యశాల సిబ్బందికి ఘన సన్మానం




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆర్.నాగరాజు

**డోన్, మేజర్‌న్యూస్:** ప్రాంతీయ పశువైద్యశాల డోన్ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో బదిలీపై వెళ్ళిన డాక్టర్ హుస్సేన్‌భాషా, యు.కొత్తపల్లె నుండి గొర్రెల శిక్షణ కేంద్రం హుస్సేనాపు రంకు, డాక్టర్ హరీష్ కొచ్చెర్వు నుండి అనంతపురం జిల్లా, నాగసముద్రంకు మరియు అటెండర్ షేక్షావలిలకు బుధవారం స్థానిక కార్యాలయం నందు ఘనంగా సత్కరించారు. అలాగే వారి స్థానంలో యు.కొత్తపల్లికి డాక్టర్ పద్మావతిదేవి, కొచ్చెర్వు డాక్టర్ గౌసియాబేగంలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ మహమ్మద్‌రఫీ, నాగలక్ష్మిదేవి, విఏ ఈశ్వర్‌నాయక్, పశుసంవర్ధక సహాయకులు రామాంజినేయులు, నవ్య, లక్ష్మి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి ఇద్దరికి గాయాలు

– ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ తగిలి ఇద్దరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నన్నూరు గ్రామానికి చెందిన కటికె బడేసా, షేక్షావలి ఇంటి నిర్మాణ కూలీ పనులు చేసుకుంటున్న సమయంలో చూసుకోకుండ కడ్డీనిపైకి ఎత్తడంతో విద్యుత్ తీగలకు తగిలి ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో తీసుకెళ్లారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న నందికోట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నన్నూరు గ్రామ టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, కాజామియా, విజేయుడు, సర్కార్, శంషుద్దీన్, అయ్యన్నలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.



గాయపడ్డ వారిని పరామర్శిస్తున్న గౌరు వెంకటరెడ్డి, నాయకులు

# యోగావల్ల శారీరక, మానసికశక్తి కల్గుతుంది

– ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా చేయాలి




మాట్లాడుతున్న మఠం పీఠాధిపతి



యోగసనాలు చేస్తున్న టీడీపీ ఇంచార్జీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసాన్నిస్తుందని మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. బుధవారం మంత్రాలయం మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలోని కారిడార్‌లో యోగాంధ్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు, సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవితం, ఆనందకరమైన సమాజం కోసంయోగా చేయాలన్నారు. భారతదేశ సాంస్కృతిలో భాగమే యోగా అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జీ మాట్లాడుతూ, అత్యుత్తమ మార్గంలో నడిపించాలంటే యోగా తప్పక చేయాలన్నారు. ఆధునిక జీవన శైలి వల్ల ప్రజలు అనేక మానసిక శారీరక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిత్యం యోగ సాధన చేయడం వలన ఇబ్బందులు లేని జీవితాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మఠం పీఠాధిపతి, సబ్ కలెక్టర్, టీడీపీ ఇంచార్జీ, మఠం మేనేజర్ శ్రీనివాస్ రావు, సిఐ రామాంజులు, ఎంపిడిఓ నూర్జహాన్, ఏఓ గణేష్‌తోపాటు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, రెవిన్యూ ఉద్యోగులు యోగసనాలు చేశారు.

# పార్టీ బలోపేతానికి నాయకులు ఏకగ్రీవ తీర్మాణం



సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుధాకర్ బాబు అధ్యక్షతన కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి సూచనల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. పలు విషయాలపై చర్చించుకోవడం జరిగిందని అందరి ఏకాభిప్రాయంతోనే ఏ విధంగా ముందుకెళ్తే పార్టీ బలోపేతం అవుతుందో ఆ విధంగా నడుచుకుందామని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు బాబురావు, మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, సిటీ అధ్యక్షులు జిలాని, పత్తికొండ బి క్రాంతినాయుడు, ఆదోని రమేష్ నాయుడు, కోడుమూరు అనంతరత్నం మాదిగ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్రనాయుడు, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న, ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివిసి సాంబశివుడు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తుల పై సర్వే,విచారణ



కట్టిన ఇంటిని సర్వే చేస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులపై, సంబంధించిన భూములపై బుధవారం వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, మండల సర్వేయర్ మద్దిలేటి,మేజర్ గ్రామపంచాయతీ పరిపాలన అధికారి తాహెర్ హుస్సేన్ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు చాగల మర్రిలోని గృహ సముదాయాలు వాణిజ్య సముదాయాలు భూములకు సంబంధించినటు వంటి వక్ఫ్‌బోర్డు ఆస్తులను అన్యా క్రాంతం, చేసి ఆక్రమించారని ఫిర్యాదు చేయడంతో,జిల్లా కలెక్టర్ వక్ఫ్‌బోర్డు కమి షనర్, తహశీల్దార్‌కు సర్వే చేపట్టి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, మండల సర్వేయర్ మద్దిలేటి, మేజర్ గ్రామపంచాయతీ పరిపాలన అధికారి తాహెర్ హుస్సేన్ సుమారు 80 ఎకరాల పైన భూములను,1114 సర్వే నంబర్‌లోని 16,17 ఎకరాల్లో ఉన్న భవనాలను,294లో 3.60ఉన్న భవనాలను, వివిధ మసీదు మాన్యాలకు సంబంధించిన 60 ఎకరాలు భూములను సర్వే చేపట్టడం జరిగింది. ఈ సర్వేలో చేపట్టుటకు ఐదు మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. నోటీసుల్లో ఉన్న వారిని కాకుండా వక్ఫ్‌బోర్డు సంబంధించిన ఆస్తుల వివరాలన్నిటిని గుర్తించామ న్నారు. నివేదికలను సంబంధితశాఖ వక్ఫ్‌బోర్డు కమిషనర్, జిల్లా కలెక్టర్కు నివేదికల అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ,వక్ఫ్‌బోర్డు ఆస్తులను క్రయవిక్రయాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని, ఎప్పటికైనా అవి వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్తులే అవుతాయని,కావున వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఎవరైనా క్రయవిక్రయాలు చేయవద్దని,వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారన్నారు. ఈ సర్వేలో వీఆర్వోలు ఇమామ్ హుస్సేన్, శారద,బాబయ్య,పంచాయతీ కార్యదర్శి మనోజ్,విలేజ్ సర్వేయర్లు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను సర్వే చేపడుతుంటే, అందులో భవనాలు నిర్మించుకున్న యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. మసీదు మాన్యాలు, ఇతర మాన్యాలు అన్యాక్రాంతమై రిజిస్టర్లు కూడా జరిగాయని వాటిని మాత్రం పట్టించుకోకుండా సామాన్యుల పై కక్ష సాధింపు చేయడం కొసమెరుపు..

# బదిలీపై వెళ్లిన విద్యాధికారికి సన్మానం

**హొళగుంద,మేజర్‌న్యూస్:** ఎంఈఓ 1గా సత్యానారాయణ విధులను నిర్వహించి ఇటీవల బదిలిపై వెళ్ళడంతో ఆయనకు ఎస్టీయు మండల శాఖా తరపున బుధవారం ఎంఆర్సీలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఆయన స్థానంలో మండల విద్యాశాఖాధికారి 1గా సుధారాణి మండలానికి రావడంతో ఆమేను ఆహ్వానించా రు. ఇరువురికి శాల్వను కప్పి పూలమాలను వేసి సత్కరించారు. ఎంఈఓ 2 జగన్నాథం,ఉపాధ్యాయులు పోతురాజు,దోడ్డబసప్ప, లాలుస్వామి, మూస,ఖలందర్, లింగమయ్య, రిటైర్డు ఉపాధ్యాయులు సిద్దప్ప. ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



సత్యానారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

# క్రీడల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ శమంతకమణి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** క్రీడా అభివృద్ధికి కృషి చేస్తామని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శమంతకమణి, రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ సిఈఓ సి విజయకుమార్, వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి షరీఫ్ అహ్మద్‌లు అన్నారు. జిల్లా ఒలంపిక్ సంఘం ఆద్వర్యంలో బుధవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన వాలీబాల్, హ్యాండ్ బాల్, యోగా పోటీలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఒలంపిక్ దినోత్సవం పురస్కరించుకుని అంతర్ పాఠశాలల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలో నగరంలోని బాలబాలికలు పాల్గొనడం వారిలో దాగి ఉన్న ప్రతిభను ఇలాంటి పోటీల ద్వారా వెలికి తీసేందుకు ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. ఈ నెల 23న జరుగనున్న ఒలంపిక్ పరుగులో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, నిర్వహణ కార్యదర్శి సునీల్ కుమార్, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్రారెడ్డి, రాష్ట్ర యోగా అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తరగతులను మార్చరాదంటూ ధర్నా



తల్లిదండ్రులతో ధర్నా చేస్తున్న విద్యార్థులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్ర నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని తరగతులను సంత మార్కెట్లోని మార్చరాదంటూ విద్యార్థులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిటీసీ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇక్కడినుంచి అక్కడకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్డు గుండా వెళ్లాలంటే ట్రాఫీక్ సమస్య అధికంగా ఉంటుంది. విద్యార్థులు పాఠశాల మానేసే అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల తరగతులు అక్కడే ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యోబు, పాఠశాల చైర్మన్ నరసింహులు, అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలన బిజెపితోనే సాధ్యం




మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** అవినీతి రహిత పాలన కేవలం భారతీయ జనతా పార్టీలాంటి సిద్ధాంత పార్టీకే సాధ్యమని బిజెపి నాయకులు అన్నారు. మోడీ 11 ఏళ్ల సుపరిపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లా పార్టీల ఆదేశాల మేరకు బుధవారం మండల కమిటీ సమావేశం నిర్వ హించారు. అవధూత రామిరెడ్డి తాత సేవా సంస్థ నందు మండల అధ్యక్షులు రామాంజనే యులు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎస్ నాగరాజు యాదవ్ ఆద్వర్యంలో మదన్ మో హనాచారి వక్తగా వ్యవహరించి కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా నిధుల వరద˜ను బిజెపి పార్టీ అందించిందని తెలియజేశారు. అలాగే డాక్టర్ కొట్టే చెన్నయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థ 3వ స్థానానికి భారతదేశాన్ని పటిష్టంగా ఉండడానికి కేంద్ర ప్రభు త్వం తీసుకుంటున్న చర్యలు నిదర్శనమని మరీ ముఖ్యంగా పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వ కల్లులో పారిశ్రామిక హబ్ కారిడార్ అభివృద్ధికై కేంద్రం రూ.వేల కోట్ల నిధులు కేటాయిం చిందన్నారు. ఈ ఫలాలన్నింటినీ కార్యకర్తలుగా మనందరం ప్రజాక్షేత్రానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు ఈకేవైసీని చేయించుకోండి




**హొళగుంద,మెజర్‌న్యూస్ :** అన్నధాత సుఖీభవ లబిదారులు ఈకేవైసీ లేనివారు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు. బుధ వారం హొళగుందలో రైతుల పోలంలో పోలం పిలుస్తుంది,కార్యలయంలో రైతులకు సమావేశం నిర్వ హించారు. పంటల సాగు పద్దతి,కౌలు కార్డు,మట్టి సేకరణ,హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు. విస్తిర్ణాధికారి విరుపాక్షి,ఎంపిఈఓలు,రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం | 19 జూన్ 2025

## సామూహిక మరుగుదొడ్లు మంజూరు



స్థలం పరిశీలిస్తున్న అధికారులు

**చాగలమర్రి,మేజర్‌న్యూస్:**మండల వ్యాప్తంగా 20సామూహిక మరుగుదొడ్లు మంజూరైనట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,ఆర్డబ్ల్యూఏఈ జగ్గయ్య తెలిపారు.చాగలమర్రి పట్టణంలోని మరుగుదొడ్ల నిర్మాణాల కోసం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ స్వచ్ఛా భారత్ మిషన్ కింద 20 మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు వెచ్చిస్తామన్నారు, మండలంలోని చాగలమర్రిలో8 ముత్యాలపాడు 2,చిన్న భోదనం2,మద్దూరు 2, తోడేళ్లపల్లె, నేలంపాడు, గోట్లూరు, పెద్దభోదనం, పెద్ద వంగలి,చిన్న వంగలి, గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున సామూహిక మరుగుదొడ్లు నిర్మించు నున్నామన్నారు.

## బదిలీపై వెళ్లుతున్న ఎవోకు సన్మానం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్ద కడుబూరు మండల వ్యవసాయాధికారిగా పనిచేసినఎం. వరప్రసాద్ కోసిగి మండల వ్యవసాయాదికారిగా బదిలీపె వెళ్ళారు.దీంతో మండలంలోని పలువురు రైతులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,డీలర్లు పాత్రికేయులు బుధవారం పెద్దకడుబూరు గ్రామంలోని స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఆయనకు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఎవో ఎం వరప్రసాద్ గత ఐదేళ్లలో మండలంలోని రైతులకు పంట నష్టం పరిహారం కింద లక్షలాది రూపాయలు ప్రభుత్వం నుంచి తెప్పించి రైతాంగానికి. ఇన్ పుట్ సబ్సిడీ కింద విత్తనాలు. ఎరువులు అందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికా రి సుచరిత, టిడిపి వైసిపి నాయకులు విజయ్ కుమార్. ఎల్లప్ప. గజేంద్రరెడ్డి. హనుమంత రెడ్డి. వ్యవసాయ సిబ్బంది. డీలర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



విద్యార్థికి కిట్లను అందిస్తున్న నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కింద పుస్తకాలు అందజేయడం జరుగుతుందని టిడిపి మండల కన్వీనర్ టి.బలరాంగౌడ్, టిడిపి మండల యువ నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు టిడిపి మండల కన్వీనర్ టి.బలరాంగౌడ్, టిడిపి మండల యువ నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, ఎంఈఓ-2ల చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేశారు.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా శ్రీదేవి



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా శ్రీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఆదర్శ పాఠశాల సాధారణ బదిలీలలో భాగంగా ఈమె అన్నమయ్య జిల్లాలోని ఎర్రవారి పాలెం పాఠశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీలలో మిడుదూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపల్ సలీం పదోన్నతి పై విద్యాశాఖ హెడ్ క్వార్టర్‌కు బదిలీపై వెళ్లారు అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం మరియు పిల్లలను మంచి విద్యలో ఉన్నత స్థానం కృషి చేస్తానని ఆమె అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ప్రైవేటు పాఠశాలల్లో దీటుగా ఆదర్శ పాఠశాలను రూపు దిద్దదానికి తమ వంతు కృషి చేస్తానని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

## మాదిగ అంకన్న కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**సంజామలమేజర్,న్యూస్:** మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో ఈ నెల 3న మాదిగ అంకన్న అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. టీడీపీ మండల అద్యక్షుడు యువ నాయకుడు బత్తుల ప్రతాప రెడ్డి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బత్తుల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బీదవారు ఎవరు చనిపోయిన వారి దశ దినకర్మల కోసం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. నా వ్యక్తిగతంగా మృతి చెందిన కుటుంబానికి తోచిన సహాయం అందిస్తున్నానని తెలిపారు. నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు సహాయం అందించడం ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు.

## కస్తూరిభా గాంధీ పాఠశాలలో సీట్లు సంఖ్యను పెంచండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రాజ్ డిమాండ్**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని సీట్లు సంఖ్యను పెంచాలని పెద్దకడుబూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రాజ్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకడుబూరు గ్రామంలోఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కస్తూరి భాగాంధీ గురుకుల పాఠశాల లో కేవలం పరిమిత సీట్లను కేటాయించడంతో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. మండలంలో కేజీబీవీ పాఠశాలలో సీట్లు సంఖ్యనుబట్టి చూస్తుంటే చాలా దారుణమన్నారు. 40 సీట్లు కేటాయిస్తే వందమంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నప్పటికీ సీట్లు దొరకకపోవడం చాలా దారుణం అని అయన అధికారులుపై మండిపడ్డారు.అలాగునే కొంతమంది పేదకుటుంబసభ్యులు వలసలు వెళ్తుంటారు అలాంటి పేద విద్యార్థిని విద్యార్థులుకు హాస్టల్ సీట్లు దొరకడం లేదని ఆరోపించారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కేజీబీవీ హాస్టల్‌లో 40సీట్లకు గాను మరో 150 సీట్లును పెంచి పేద విద్యార్థుకు సహకరించాలని అయన కోరారు. జనాభా ప్రకారం అత్యంత ఎక్కువగా ఉంటే మండలానికి కేవలం 400 సీట్లు కేటాయించడం దారుణమన్నారు, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి సీట్లు సంఖ్యను పెంచాలని అయన కోరారు.

## అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలి..




ధర్నాలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ఎదుర్కుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు చాందినీ, నియోజకవర్గ అధ్యక్షురాలు సుజాత, సంధ్యలు వెల్దుర్తి తహశిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ అస్లాంకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి శాఖ ప్రారంభమైనది,40 సంవత్సరాల నుండి అతితక్కువ గౌరవ వేతనంతో గ్రామీణ పట్టణ పేద నిరుపేద కుటుంబాలలోని గర్భవతులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు వయస్సు పిల్లలకు నిత్యం సేవలు అందిస్తూ పనిచేస్తున్నామన్నారు. అలాంటి మాకు కూటమి అధికారంలోకి రాగానే మా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కాని అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తి అయినా కూడా నేటికి సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. కావున తక్షణమే మా సమస్యలను పరిష్కరించాలని, లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో చేసిన విధంగా ధర్నా కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఏఐటియసి నాయ కులు మాధవస్వామి, అంగన్‌వాడి టీచర్లు వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలం టీచర్స్ విజయలక్ష్మి, రేణుక, ఏదమ్మ, వరలక్ష్మి, లక్ష్మికిషోర్, వహిదా, రజనీ, గంగ, సుమలత, సెమీనా, శిరీష, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## తుగ్గలి తహశీల్దారుగా రవి బాధ్యతలు



నూతన తహశీల్దార్ ను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది

**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :**మండల కేంద్రమైన తుగ్గలి నూతన తహశీల్దార్ గా సల్కాపురం రవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఉత్తర్వులుజారీచేశారు.ఈమేరకుతహసిల్దార్‌బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రవిని రెవిన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంత్రాలయం తహసిల్దార్ గా పనిచేసిన రవి సాధారణ బదిలీలో భాగంగా మండల కేంద్రమైన తుగ్గలి తహసీల్దారుగా జిల్లా అధికారులు నియమించారు. తుగ్గలిలో తహసిల్దార్‌గా పనిచేసిన రామా దేవిని మంత్రాలయం కు నియమించారు. గత ఎన్నికల ముందు ఇక్కడే పని చేసిన తహసిల్దార్ మరల తుగ్గలికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శనము, సీనియర్ అసిస్టెంట్లు సుధాకర్ రెడ్డి, రాముడు, మండల సర్వేయర్ సుధాకర్, ఇంచార్జి ఆర్ ఐ వెంకట రాముడు, మండలంలోని విఆర్వోలు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్ విండో ప్రెసిడెంటుకు ఎర్రకోట పరామర్శ



తిరుమల రెడ్డిని పరామర్శిస్తున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్, వైఎస్సార్సీపీ నాయకుడు గంజిహళ్లి తిరుమల రెడ్డిని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. తిరుమల రెడ్డి గతకొంత కాలంగా ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. మంగళవారం తిరుమల రెడ్డిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలులోని గౌరిగోపాల్ ఆస్పత్రికి తీసుకెల్లి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి బుధవారం కర్నూలులోని గౌరి గోపాల్ ఆస్పత్రికి చేరుకొని తిరుమల రెడ్డిని పరామర్శించి ఆయనకు ధైర్యం చెప్పారు. తిరుమల రెడ్డి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని గూర్చి డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ తిరుమల రెడ్డి త్వరగా కోలుకోని ఆరోగ్యంగా ఇంటికీ తిరిగి రావాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అలాగే పార్టీనాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జాన హరికృష్ణ, వీరేష్, నరేష్ రెడ్డి, వెంకటేష్, తోలు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకానికి లబ్ధిదారుల ఈకేవైసీ పూర్తి

**పాములపాడు మేజర్ న్యూస్ :**

పాములపాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పదిమంది లబ్ధిదారులతో ఈ కేవైసీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రకటనలో తెలిపారు తల్లికి వందనం పథకంలో అర్హులు అయి ఉండి ఈ కేవైసీ పూర్తి కానీ లబ్ధిదారులకు ఆయా సచివాలయాల ద్వారా లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఈ కేవైసీ పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు అందులో భాగంగా మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు రికార్డులు హాజరు పట్టిలను ఆయన పరిశీలించారు.



సూర్య
www.suryaa.com
గురువారం | 19 జూన్ 2025

# లక్ష్యంతో ఉన్నతస్థానాలు అధిరోహించండి – బి.సి రాజారెడ్డి

- పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు అందించిన బి.సి రాజారెడ్డి
- 6 మంది విద్యార్థులకు రూ.3లక్షల నగదు ప్రోత్సాహకం



నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకు సాగి ఉన్నత స్థానాలను అధిరోహించాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. 2024 – 2025 పదవ తరగతి ఫలితాల్లో బనగానపల్లె నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించి ప్రథమస్థానం సాధించిన 6మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 50వేల నగదు బహుమతి సన్మాన కార్యక్రమాన్ని బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారంనాడు ఏర్పాటు చేశారు. బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలకు సంబంధించి పది ఫలితాలలో మండలస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50వేల నగదు బహుమతితోపాటు మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ తల్లిదండ్రులు బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రతిభా నగదు పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడంతోపాటు విద్యకు పేదరికం అడ్డురాకూడదన్న సంకల్పంతోనే ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని నిరుపేద కుటుంబంలో పుట్టిన గంథం చంద్రుడు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐ.ఎ.ఎస్ అయ్యారని రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ వై.వి రెడ్డి ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి ఎంతో మంది మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమని వారి భవిష్యత్తు దశ దిశ మార్చేది ఈ సమయంలోనే అని విద్యార్థులు తప్పటడుగులు వేయకుండా క్రమశిక్షణతో చదివి విజ్ఞానవంతులుగా ఎదిగి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఐ.వి పక్కీరారెడ్డి, ఎం.ఈ.ఒ స్వరూప, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజిక సత్యప్రపూర్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో విశేష సేవలు అందించిన
# జాఫర్ షరీఫ్‌కు ఘన సన్మానం



జాఫర్‌ను సన్మానిస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** దేశ రక్షణలో భాగంగా పాకిస్తాన్ ఉగ్రమూకలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఆపరేషన్ సింధూర్ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు విశేషమైన సేవలు అందించిన నంద్యాల వాసి ఎస్ జాఫర్ షరీఫ్‌ను టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ఘనంగా సన్మానించారు. ఫిరోజ్ మాట్లాడుతూ జాఫర్ షరీఫ్ భారత సైన్యంలో టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్ – కంట్రోల్ రిపోర్టింగ్ విభాగంలో 2006 నుంచి 20 ఏళ్ళుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా వెస్ట్రన్ కమాండ్ ఆపరేషన్ రూమ్, చండీమందిర్, చండీఘడ్ వద్ద కీలక పాత్రపోషించారని అన్నారు. ఈయన సేవలను గుర్తించి ఈ ఏడాది మే 13న మెన్‌ఇన్ డిస్పాస్ – ఆపరేషన్ సింధూర్ మెడల్‌ను మేజర్ జనరల్ అర్జున్ సింగ్ రాథోడ్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగిందని అన్నారు. 400మంది సభ్యుల్లో ప్రథమ బహుమతిని సాధించడం నంద్యాల వాసులందరికీ గర్వకారణమని అన్నారు. సీనియర్ న్యాయవాది రావినూతల దుర్గా ప్రసాద్, విశ్వనాథ్, నందలాల్, జాఫర్ తండ్రి జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి రావాల్సిన నిధుల విడుదలకు సహకరించండి – ఎంపీ బైరెడ్డి శబరి



ఉపరాష్ట్రపతికి యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందజేస్తున్న మంత్రి లోకేష్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విడుదలకు సహకరించాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలిసినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ భారత ఉప రాష్ట్రపతి జగదీఫ్ దంఖర్, కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్ షా, ఆహార శుద్ధి , పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ బాష్వన్, విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రదాన్, న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌లను కలిశారు. నారా లోకేష్ వెంట కేంద్ర మంత్రి డాక్టర్ పెంబసాని చంద్రశేఖర్, లోక్‌సభ టీడీపీ ఫ్లోర్ లీడర్ లావ్ శ్రీకృష్ణదేవరాయలుతో పాటు టీడీపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి ఉన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మంత్రి నారా లోకేష్, టీడీపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు బిజీ బిజీగా పర్యటన చేసి ఏపీకి రావాల్సిన నిధుల విడుదలకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏడాది పాలనా విజయాలు, అమరావతి పనుల పురోగతిని, యువగళం పాదయాత్ర అనుభవాల పుస్తకంను లోకేష్ ఉప రాష్ట్రపతికి అందించారు.

## యోగాంధ్రను జయప్రదం చేయండి

### ఏపి విత్తనాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మెన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేదిన విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి విశాఖపట్నంలో బీజేపి విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయం నందు జనసేకరణ, పలు ఏర్పాట్లపై ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఏపి రాష్ట్ర మంత్రివర్యులు నారాయణ, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లరావు, పరిశీలకులు మరియు విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, ఏపి ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్షర్ కార్పోరేషన్ చైర్మన్ మంతెన రామరాజు, ముఖ్య నాయకులు హాజరై యోగాంధ్ర కార్యక్రమానికి జనసేకరణ, పలు ఏర్పాట్లపై సమీక్షించారు.

## ఉన్నత విద్యావంతులుగా సత్తా చాటాలి

### – టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టీడీపీ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్



విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేస్తున్న ఏవీఆర్ ప్రసాద్

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ చుట్టూ ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావంతులుగా సత్తా చాటాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టీడీపీ పరిశీలకుడు ఎవీఆర్ ప్రసాద్ అన్నారు. బుధవారం ఎస్పీజీ హైస్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం హెచ్‌ఎం జీవలత అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ ఎం జ్యోతి, పాఠశాల పూర్వవిద్యార్థి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టీడీపీ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మన్నె కృపాకర్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్పీజీ హైస్కూల్‌ల తాను చదువుకునే సమయంలో ఇందిర అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి ర్యాంకుతో అప్పట్లో నంద్యాలకు పేరు ప్రఖ్యాతలు తేవడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన కుటుంబాల్లోని చదువుకునే పిల్లలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ తల్లుల అకౌంట్‌లోకి డబ్బు జమ చేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకిట్లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం మాధవినగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పార్టీ సంస్థాగత కమిటీల నియామక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, నియోజకవర్గ అబ్జర్వర్‌లు ఆదెన్న, రాష్ట్ర ఎలక్షన్ అబ్జర్వర్ ఆకెపోగు ప్రభాకర్, మండలాల అబ్జర్వర్లు కొండారెడ్డి, టిప్పు సుల్తాన్, మనోహర్ రెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి ఫ్యాన్లు అందజేత



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** నంద్యాల చైతన్య కళాభారతి ఆధ్వర్యంలో వెలుగోడులో నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమానికి పరమేశ్వరప్ప జ్ఞాపకార్థం డా.రాజప్ప, కుటుంబ సభ్యులు రెండు పెడస్టల్ ఫ్యాన్లను ఆశ్రమం నిర్వాహకురాలు గుజరాతి వరలక్ష్మీ, భాష్యం శ్రీనివాసులు గౌడుకు విరాళంగా అందజేశారు. చైతన్య కళాభారతి అధ్యక్షులు వాసగిరి విజయ భాస్కర్‌కు ఫ్యాన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్, నాగేంద్ర మెడికల్ స్టోర్ కుటుంబ సభ్యులు, తాలూరి విజయలక్ష్మీ, కుమారి, తాలూరి రూప, తదితరులు పాల్గొన్నారు. వీరందరికి విజయ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండల అధికారులతో సమీక్ష సమావేశం



సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో పల సమస్యలపై టిడిపి మండల కన్వీనర్ టి.బలరాంగౌడ్, టిడిపి యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, ఎంపిడిఓ సుహసినమ్మ, మండల విస్తరణ అధికారి రవికిషోర్‌లతో బుధవారం స్థానిక కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో పెద్ద సమస్యగా మారిన త్రాగునీరు, డ్రైనేజిలు క్లీన్ చేయడం, సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు తదితర సమస్యలపై చర్చించారు. అదేవిధంగా మేజర్ గ్రామ పంచాయితీ పరిశుద్య కార్మికుల జీతభత్యాలు గత నాలుగు నెలలుగా వారికి అందకపోవడం, గత నాలుగు సంవత్సరాలుగా మేజర్ గ్రామ పంచాయితీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

## క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్‌ను ప్రారంభించిన ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

నంద్యాల పద్మావతినగర్‌లో గల శ్రీకృష్ణ మందిరం వద్ద క్రిస్టల్ ఫర్నీటెక్ షాపును టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ఎక్కడ తగ్గకుండా అత్యాధునిక ఫర్నిచర్ పరికరాలతో నంద్యాల ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. నంద్యాల ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతూ నిర్వాహకులకు షేక్ షబ్బీర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.